మహిళలు స్వయం ఉపాధితో వృద్ధిలోకి రావాలి : ప్రసన్నకుమార్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న మెప్మా స్టేట్ కో-అర్డినేటర్ ప్రసన్నకుమార్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 26 : మహిళలు స్వయం ఉపాధితో వృద్ధిలోకి రావాలని మెప్మా స్టేట్ మిషన్ కో-అర్డినేటర్ ప్రసన్నకుమార్ అన్నారు. పట్టణంలోని చంద్రన్నకుంటలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ పొదుపు సంఘం చేపట్టిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధితో లాభాలు పొందేందుకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. సంఘాలు రుణాలను వృథా చేయకుండా వ్యాపారాలు నిర్వహించి లాభాలు పొందాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి వారిని ప్రశంసించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మెప్మా సిబ్బంది రేణుక, శ్వేత, రోజ, ఉమారాణి, వకుల, పాపమ్మ, ఆర్పీలు వాణి, నాగరాణి, సంఘ సభ్యులు, నిర్వాహకులు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి : తాసీల్దార్

మద్దిరాల : కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి

మద్దిరాల, అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కొనుగోలు కేంద్రంలో శనివారం వారు ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. కాంటాల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. వారి వెంట ఏపీఎం మైసయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు లక్ష్మి, నాగార్జునరెడ్డి, రైతులు ఉన్నారు.

మోతె : మండల పరిధిలోని కొత్తగూడెం, హుస్సేనాబాద్, రాఘవపురం, అన్నారుగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కీర సంతోశ్ రెడ్డి ప్రారంభించారు. ఏఓ అరుణ, నాయకులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి వాసికి డాక్టరేట్

గడ్డం నరసింహారావు

గరిడేపల్లి/సూర్యాపేట రూరల్ , అక్టోబర్ 26 : మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం విజయ్‌కుమార్ -మమత కుమారుడు గడ్డం నరసింహారావు ఎవాల్యూయేషన్ ఆఫ్ ఆంజియోటెన్సిన్ రిసెప్టార్ బ్లాకర్స్ విత్ గ్లియల్ గ్లుటమేట్ ట్రాన్స్పోర్టార్స్ ఫర్ సెరెబ్రల్ ఇష్కిమియా అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ జేఎస్ఆర్ అకాడమీ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మైసూర్ ఫార్మకాలజీ విభాగంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు ఆయన శనివారం తెలిపారు. కళాశాలలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జస్టిన్ ఆంటొని ఆధ్వర్యంలో రీసెర్చ్ స్కాలర్‌గా పరిశోధనలు చేసినట్లు తెలిపారు. నర్సింహారావు సూర్యాపేట మండల పరిధిలోని రాయన్‌గూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆయన్ను కళాశాల చైర్మన్ డాక్టర్ కె. రామదాసు, కరస్పాండెంట్ సాధినేని శ్రీనివాస్‌రావు, ప్రిన్స్‌పాల్ ఆడెపు రమేశ్, దేవులపల్లి వినయ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

కాచి వడబోసిన నీరు తాగాలి : తాసీల్దార్

ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తున్న అధికారులు

చింతలపాలెం, అక్టోబర్ 26 : మండల కేంద్రంలో డయేరియా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కాచి, వడబోసిన నీటిని తాగాలని తాసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో సందర్శించి మాట్లాడుతూ రెండో రోజు కూడా ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. వాంతులు, విరేచనాలు అయితే నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఎళ్లవేళలా వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

28న వేంకటేశ్వరస్వామి కల్యాణం

నేరేడుచర్ల, అక్టోబర్ 26 : పట్టణంలోని విద్యానగర్‌లో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 28వ తేదీన కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి నేతృత్వంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణం నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ధరలను నియంత్రించాలి : యాదగిరిరావు

తుంగతుర్తి : ఆర్ఐ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు

తుంగతుర్తి, అక్టోబర్ 26 : దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపి ఆర్ఐ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పల్లా సుదర్శన్, విష్ణుమూర్తి, ముత్తయ్య, దేవరాజ్, సావిత్రి పాల్గొన్నారు.

గరిడేపల్లి : నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి, డీటీ స్రవంతికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్, బొల్లేపల్లి శ్రీనివాస్, దోసపాటి భిక్షం, మండల సైదులు, సారెడ్డి పాపిరెడ్డి, వీర రాఘవులు, వీరస్వామి, లక్ష్మయ్య, జిలకర పెంటయ్య, శ్రీనివాస్, జానిబాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి • ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

రక్తదానం చేస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 26 : రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం ఉపయోగపడుతుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేసి మాట్లాడారు. రక్తదానానికి యువత తరలి రావడం సంతోషకరమైన విషయమన్నారు.

జిల్లా జనరల్ దవాఖాన సిబ్బంది రక్తాన్ని సేకరించారు. మొత్తం 200 మంది రక్తదానం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఏఎస్పీ నాగేశ్వర్ రావు, ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, సూర్యాపేట డీఎస్పీ రవి, ఆర్ఐ నారాయణరాజు, సీఐలు రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, శ్రీను, రఘువీర్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు 'భద్రత స్కీమ్'

పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్ ఉంటుందని ఎస్పీ అన్నారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కోటేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి స్కీమ్ ద్వారా రూ.8లక్షల చెక్కును శనివారం పోలీస్ కార్యాలయంలో అందించి మాట్లాడారు.

జిల్లా డాగ్ స్క్వాడ్‌కు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీటింగ్‌లో 13 జోనల్స్‌కు చెందిన డాగ్ స్క్వాడ్స్ పాల్గొనగా సూర్యాపేట, నల్లగొండ జిల్లాల ఉమ్మడి డాగ్ స్క్వాడ్‌కు ద్వితీయ బహుమతి వచ్చింది. జిల్లా తరపున డాగ్ హ్యాండ్లర్ నరేశ్, సతీశ్‌ను ఎస్పీ అభినందించారు.

సూర్యాపేట జమునా నగర్‌లో తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని వివరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, అధికారులు

కొనసాగిన మున్సిపల్ కమిషనర్ల పర్యటన

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 26 : పట్టణ మున్సిపాలిటీ పారిశుధ్య విధానాన్ని మూడో రోజు శనివారం మహబూబాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, డోర్నకల్, తొర్రూరు, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు సందర్శించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, డంపింగ్ యార్డులను పరశీలించారు. కార్యక్రమంలో కమిషనర్లు శ్యామ్ సుందర్, శ్రీనివాస్, నరేశ్‌బాబు, రవీంద్ర యాదవ్, నరేశ్‌రెడ్డి, శాంతికుమార్, వెంకటస్వామి, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బూర సతీశ్ ఉన్నారు.

తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- దొంగల ముఠా అరెస్ట్
- 8 తులాల బంగారం, 15 తులాల వెండి, రెండు బైక్‌లు స్వాధీనం

కోదాడ రూరల్, అక్టోబర్ 26 : తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మేళ్లచేర్వు పోలీసులు పట్టుకున్నారు. కోదాడ డీఎస్పీ కార్యాలయంలో శనివారం డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన తుమ్మడపల్లి సైదులు, ఆంధ్రా రాష్ట్రం పల్నాడు జిల్లా గురిజాలకు చెందిన పిన్నెబోయిన నాగేశ్వర్‌రావు ఇద్దరు కలిసి మేళ్లచేర్వు మండలం రేవూరు పరిసర ప్రాంత గ్రామాల్లోని తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తున్నారు. ఆ సొత్తును ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన మట్టపోతుల దుర్గ, ఆంధ్రా రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచిచర్లకు చెందిన నల్లూరి నరసింహారావు వద్ద భద్రపరుస్తూ వారి ప్రోత్సాహంతో వరుస చోరీలకు పాల్పడుతున్నారు. దోచుకున్న సొత్తును విక్రయించేందుకు శనివారం కోదాడ మీదుగా జగ్గయ్యపేటకు వెళ్తుండగా మేళ్లచేర్వు మండలం రామాపురం బొమ్మల సెంటర్ వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. నిందితుల వద్ద నుంచి 8 తులాల బంగారం, 15 తులాల వెండి, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ముఠా అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ రజితా రెడ్డి, ఎస్ఐ పి.పరమేశ్, సిబ్బందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

ఏపీఎం కార్యాలయం ఎదుట సంఘ బంధం సభ్యుల నిరసన

నిరసన తెలుపుతున్న మహిళా సంఘం సభ్యులు

తుంగతుర్తి, అక్టోబర్ 26 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సంఘబంధం-1 అధ్యక్షురాలు దుబ్బాక విజయలక్ష్మి సంఘం సొమ్ము రూ.15లక్షలు స్వాహా చేసిందని ఆరోపిస్తూ సభ్యులు మండల కేంద్రంలోని వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపి, ఏపీఎం కొమ్ము రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మూడు మహిళా సంఘాలకు రెండు, మూడేండ్లుగా మంజూరైన నిధులను సభ్యులకు ఇవ్వకుండా విజయలక్ష్మి వాడుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై ఆమెను నిలదీయగా తమతో గొడవకు దిగుతూ కాలం వెళ్లదీస్తున్నదని పేర్కొన్నారు. రోజులు గడుస్తున్నా డబ్బు ఇవ్వకపోవడంతో ఏపీఎంకు ఫిర్యాదు చేశామని, మండల, జిల్లా అధికారులు స్పందించి తమకు డబ్బు ఇప్పించి విజయలక్ష్మిని సంఘం నుంచి సస్పెండ్ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పసుపులేటి ఉమ, తునికి లక్ష్మమ్మ, ధనమ్మ, బక్కమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 26 : జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఈనెల 27న ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలని పట్టణ సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హుస్సేన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ప్రజా సంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ కరీం, చామకూరి నర్సయ్య, ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో రెడ్ కలర్ డే

వెంపటి ప్రాథమిక పాఠశాలలో రెడ్ కలర్ డ్రెస్‌లో చిన్నారులు

తుంగతుర్తి, అక్టోబర్ 26 : మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో రెడ్ కలర్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం చిత్తలూరి వెంకట్రామ నర్సమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, కలర్ డే నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, రవీందర్, భవాని, గట్టు మాధవి, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, నవీన, ఆంజనేయులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థికసాయం


అరుణకు ఆర్థికసాయం అందిస్తున్న టెస్ట్ క్లాస్‌మెంట్స్

మద్దిరాల, అక్టోబర్ 26 : మండలానికి చెందిన బొబ్బిలి అరుణ భర్త రవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆమెతో పాటు ముకుందాపురం జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు సమ్మేళనంగా ఏర్పడి రూ.30వేలు జమ చేసి శనివారం ఆమెకు అందించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

సైదా(ఫైల్)

చివ్వెంల, అక్టోబర్ 26 : మండలంలోని మూన్యానాయక్ తండాలో శనివారం రాత్రి విద్యుదాఘాతంతో యువ రైతు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోతు సైదా(29) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఎప్పటి లాగానే శనివారం పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి మోటార్ స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై కింద పడ్డాడు. స్థానికులు గమనించి ఆటోలో సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. భార్య లక్ష్మీపార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

మండల అభివృద్ధే లక్ష్యం : రాములు

సూర్యాపేట, అక్టోబర్ 26 (ఆత్మకూర్.ఎస్) : ఆత్మకూర్.ఎస్ మండలాభివృద్ధి సాధనే లక్ష్యంగా మండల జేఏసీ పని చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు భూపతి రాములు అన్నారు. నెమ్మికల్‌లోని పూర్ణిమ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సంఘం కార్యవర్గ అధ్యక్షుడిగా భూపతి రాములు, గౌరవ సలహాదారులుగా దండ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గంపల కృపాకర్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి మేడి కృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా వెంకన్న తదితరులను ఎన్నుకున్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి : బసవయ్య

మేళ్లచెర్వు, అక్టోబర్ 26 : అర్హులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అరకొర రుణమాఫీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సమంజసమా అని ప్రశ్నించారు. ఆయన వెంట పార్టీ నాయకులు రసూల్‌ఖాన్ ఉన్నారు.

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కోదాడటౌన్, అక్టోబర్ 26: నవంబర్ 3వ తేదీన పట్టణ బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చిన్న శ్రీశైలం యాదవ్ అన్నారు. స్థానిక డైన్ ఇన్ హోటల్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్, సిద్ధు యాదవ్, కిట్టు యాదవ్ పాల్గొన్నారు.

పటాకుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

హుజూర్‌నగర్, అక్టోబర్ 26 : పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా పటాకుల దుకాణాలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని అగ్నిమాపక శాఖ ఎస్ఐ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తప్పుడు రిజిస్ట్రేషన్‌పై విచారణ

కోదాడ రూరల్, అక్టోబర్ 26 : మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన చిన్న గురువయ్యకు చిమిర్యాల రెవెన్యూ పరిధిలో 485/2 సర్వే నంబర్‌లో ఎకరం భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి ఆ భూమిని వేరొక వ్యక్తి పేరు మీదతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ విషయాన్ని బాధితుడు కలెక్టర్‌కు విన్నవించుకోగా.. ఆయన ఆదేశాల మేరకు శనివారం కోదాడ రెవెన్యూ అధికారులు గ్రామంలో విచారణ చేపట్టారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

గరిడేపల్లి, అక్టోబర్ 26 : కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చెక్కులను వ్యవసాయాధికారి త్రివేణి బాధిత కుటుంబాలకు శనివారం అందించారు. మండల కేంద్రానికి చెందిన లింగం వీరమ్మ, మీసాల ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఒక్కొక్కరికీ రూ.2లక్షల ఇన్సూరెన్స్ మంజూరు కాగా.. సంబంధిత చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాటా ఏఐఏ ఆర్ఎం పొలిశెట్టి సైదులు, మేనేజర్ చరణ్, కూరపాటి యుగంధర్, మొదెల రవి, నాగమ్మ, సుజాత, ఆదిలక్ష్మి అంజయ్య పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకానికి ఏర్పాట్లు పూర్తి

హుజూర్‌నగర్, అక్టోబర్ 26 : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాల ఆవరణలో 45 మంది నాగ సాధువుల చేత ఏర్పాటు చేసిన మహారుద్రాభిషేకం కార్యక్రమానికి నిర్వహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. నియోజకవర్గం నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు కలుగకుండా బారీకేడ్లు, స్టేజీ, ఎల్ ఈడీ తెరలను ఏర్పాటు చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: రమణామూర్తి

మఠంపల్లి, అక్టోబర్ 26 : విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణ మూర్తి అన్నారు. పరిశ్రమ వ్యవస్థాపకుడు కీశే సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం మెరిట్ స్కాలర్‌షిప్ బహుమతి ప్రదానోత్సవ వేడుకను శనివారం ప్లాంట్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటాచారి, పరిశ్రమ డీజీఎం హెచ్ఆర్ హరిదాస్, డిప్యూటీ మేనేజర్ హెచ్ఆర్ వి.వెంకట్‌రెడ్డి, పరిశ్రమ అధికారులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలి : లక్ష్మి

నేరేడుచర్ల, అక్టోబర్ 26 : రాజకీయాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి అన్నారు. పట్టణంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాగమణి, లక్ష్మమ్మ, సోమమ్మ ఉన్నారు.

కాల్వ నిర్మాణానికి భూమి పరిశీలన

కాల్వ నిర్మాణానికి భూసేకరణ పరిశీలిస్తున్న అధికారులు

తిరుమలగిరి, అక్టోబర్ 26 : జనగాం జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్ నుంచి కింది గ్రామాలైన తిరుమలగిరి మండలం తాటిపాముల, నందాపురం, తిరుమలగిరి, అనంతారానికి నీరు రావడానికి కాల్వ నిర్మాణానికి గాను భూసేకరణ పనులను శనివారం ఐబీ అధికారులు పరిశీలించారు. జనగాం జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ నవీన్, జేఈ విద్యాసాగర్‌లు కలిసి చెన్నూరు రిజర్వాయర్ నుంచి అక్కన్నపల్లి, రామన్నగూడెం, మొండ్రాయి నుంచి సూర్యాపేట జిల్లా తాటిపాముల, నందాపురం, చెరువులోకి నీళ్లు రావడానికి కాల్వల నిర్మాణం కోసం భూ పరిశీలన చేశారు. అలాగే నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలం కొత్తపల్లి, వసకొండూర్ గ్రామాల్లో గల కాల్వలను పరిశీలించారు. వారి వెంట తాటిపాముల, మొండ్రాయి రైతులు ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, చెరుకు సోమయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.

మానవ శరీరంలో కళ్లు ప్రధానం : డీఎస్పీ రవి

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవి

పెన్‌పహాడ్, అక్టోబర్ 26 : మానవ శరీరంలో కళ్లు ప్రధానమైనవని డీఎస్పీ రవి అన్నారు. మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఐతబోయిన సావిత్రమ్మ -లింగయ్య జ్ఞాపకార్థం, గణేశ్ యూత్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రాంబాబుగౌడ్, కలంచర్ల సోడయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలను సద్వినియోగం చేసుకోవాలి : నర్సయ్య

సైన్స్ ప్రయోగాలను విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్, అక్టోబర్ 26 : సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యూపీఎస్ హెచ్ఎం పి.నర్సయ్య అన్నారు. మండలంలోని దోసపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల కు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మస్యూటికల్ ఆధ్వర్యంలో సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు మామిడి వెంకన్న మాట్లాడుతూ శాస్త్ర ప్రయోగాల ద్వారా జ్ఞానాన్ని పొందాలన